## 270వ అధ్యాయం

## ٢٧٠ - بَابُ تَحْرِيمِ الْحَسَدِ وَهُوَ تَمَنِّيْ زَوَالِ النِّعْمَةِ عَنْ صَاحِبِهَا: سَواءٌ كَانَتْ نِعْمَةَ دِيْنٍ أَوْ دُنْيَا

## అసూయ చెందటం నిషిద్ధం, అసూయ అంటే ఇతరుల అనుగ్రహాలు తొలగిపోవాలని కోరుకోవటం- ఆ అనుగ్రహం ధార్మికమైనదైనా లేక ప్రాపంచికమైనదైనా సరే

قَالَ اللهُ تعالى: ﴿ أَمْ يَحْسُدُونَ النَّاسَ عَلَىٰ مَآ ءَاتَىٰهُمُ اللَّهُ مِن فَضْلِهِۦ ﴾ [النساء: ٥٤].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా అంటున్నాడు: "ఇతరులను చూసి వారు అసూయ పడటానికి కారణం అల్లాహ్ వారికి తన అనుగ్రహాన్ని ప్రసాదించాడనా?" (నిసా:54)

وَفِيهِ حَديثُ أَنَسٍ السَّابقُ في البَاب قَبْلَهُ.

గత అధ్యాయంలో ప్రస్తావించబడిన అనస్(రజి) హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది. (మరొక హదీసును కూడా పరిశీలించండి)

١٥٧١ - وعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «إِيَّاكُمْ وَالحَسَدَ؛ فَإِنَّ الحَسَدَ يأْكُلُ الحَسَنَاتِ كَمَا تَأْكُلُ النَّارُ الحَطَبَ، أَوْ قَالَ: العُشْبَ» رواه أبو داود.

1571. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధించారు: అసూయకు దూరంగా ఉండండి. అగ్ని కట్టెల్ని కాల్చినట్లు అది సత్కర్మల్ని తినేస్తుంది. లేక ఆయన 'ఎండుగడ్డిని కాల్చేసినట్టు' అని అనుంటారు. (అబూదావూద్)

*(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

ఇతరుల బాగును చూసి అసూయ చెందటం మహాపాతకం. అగ్ని కట్టెల్ని, ఎండు గడ్డిని కాల్చేసినట్టు అది చాలా వేగంగా సత్కార్యాలను భస్మీపటలం చేసేస్తుంది.